భావనఋషి చరిత్ర

యక్షగానము

యీగ్రంథము

మెదకు జిల్లాలో చేరిన శివంప్యాట కాపురస్థుండగు మ॥ పద్మ
శాలి యిప్పలపల్లి యెల్లయ్యగారి ద్రవ్యసహాయమువలన

మ॥ రా॥ రా॥ వైశ్యరత్నంబగు

చర్విరాల భాగయ్యగారిచే

రచియింపంబడియె

—:0:—

కొండా వీరయ్యగారి ప్రిమియర్ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె
శికింద్రాబాదు

1930



ఓం

శ్రీగిరిజావల్లభాయనమః

శ్రీభావనరుషి చరిత్రము యక్షగానము

క॥ శ్రీశివగౌరీమనోహర । వాసవముఖభక్తబృందవందితచరణా
దాసులపైదయబూనియు । యీనమయముకృతినిఁ గృతిని యికబ్రో
వగదె॥

గణపతిస్తవము దరువు - ఆది

రావయ్యాఆదివినాయకా మమ్మురక్షించుమోగణనాయకా రావయ్యా
స్రాదేవారాజితముగయుండు కావగమమ్మెలకరుణగైతేరనిరుము ॥రా॥
గజముఖదొరవువినాయకా ప్రోసుజనపోషకగణనాయకా గజ్జలందెలు
గాళ్ళఘల్లుఘల్లనిమోగ్రయ గజ్జావేల్పానీవిందుకోరికలలరగాను ॥రా॥
యందూగనిన్నువినాయకా నేముదమూతోదల్తును నిన్నికాఆధారచక్రము
ఆనందముగానున్న ఆదిగణాధిపతిఆలస్యమేలయిందు॥రా॥ఉల్లమురంజిల్ల
మ్మికా మీపల్లవపాదములతోసికా అల్లనయిప్పలపల్లీయల్లయ్యసేలు
ల్లీకార్జునిసుతమామీదదయనుంచి ॥రావయ్య॥

వ॥ యిట్లు యిష్టదేవతాభివందనంబాచరించి సకలసుకవిజనులం
స్తుతిసలిపి నాయొనర్పంబూనిన భావనఋషిచరిత్రంబునకు కథాక్రి
ఁబెట్టెదన

అప్సర రాకడ

క॥ శంకరపాపభయంకర । సంకటహరదురితనిమ్నసన్నుతిజేతుఁ బ్రేం
కముగనీదుసత్కృప యింకనునాపైనబూనుమిదొ మొక్కెదనే॥

దరువు - ఆదితాళం తెరలో

గంధర్వకన్యయేతెంచెనూ కడుసుందారమును ప్రేమామించెనూ గం
స్వతనయాశ్రీగంధంబుమేనబూసి సుందరీమణులుతనచుట్టూవిలసిల్లగాను
పంచబాణునిచేతిచిల్కయూ శ్రీమించుచిత్రసేనునిమొల్కయూఅం
తముగపాలవ దూకస్తూరి దిద్దిక చేవన్నె చీరవంచీరవికయు వోడగి॥గ॥

నీలమైనకట్టుకురులూదూసియూ వేడుక నీలాలభూషణములూ దాల్చియూ కలి
కిబంగారుచాయలూ బాలల్లోకవైవాయ పలుకులలనమృతంబూ దొలుకుచుం
డగనెపుడు ॥గం॥ పల్లవములు ఖలు పాటబాడగా సంతసల్లి వైభవముగా తెర
గా వ్రల్లన లోనయిప్పలపల్లియల్లయ్యా నేలు మల్లికార్జునునితన మానమూ
సదల్చుచును ॥గం॥





చెలికత్తెవాక్యం

క॥ అమ్మామెవరోమీరలు - సమ్మతిగను తెరను వెడలి సత్వరమున
నూ రెమ్మాదెల్పగ వేడెద - యిమ్మహిజనులెల్లవినగ యికమో
దముతో ॥

తెరవెడలుట దర్వు - త్రిపుట

భామానే చంద్రరేఖ ॥భా॥ భామను నేనుసూత్రాముని సభలోన ప్రే
మతో నాట్యము నేసెదనలిపేటి ॥భా॥ ఇంతీనే రతివల్లభుచేతిబంతీనే ఇంతు
లతో పూలబంతులనాడుచు సంతసముగ యీసభకే తెంచిన ॥భా॥ నె
ప్పానే దనసీవవొప్పులకుప్పానే యిప్పలపల్లిగంశయాల్లయ్యాఖ్యాసి నేలు అ
వ్వరమేశుమల్లికార్జునమ్మిన ॥భా॥

క॥ కమలాక్షి వినుము తెలిపెద • అమరేంద్రునిసభలో నిత్య మతివేడుక
తో క్రమమొప్పనాటలాడెటి • సుమశరుచే దిల్కునమ్మ సుందర
గాత్రి॥

దర్వు - ఆట

గంధర్వకన్యనే నోయమ్మా ॥గం॥ సుందరీమణులందరు ననుసంద

జింపగనాట్యము సనుర బృందములమనసందునిక నానందమును స్ఫురియింప జేసెటి ॥గం॥ యింద్రుస్కీపగుపగువనునే ॥నిం॥ చంద్రసూర్యులనైన తనను జేతు మోహపరవశులగుణ సాంద్రలౌ మునివర్యులను నా జాల మునగరిగింపజాలుదు ॥గం॥ ధరలో కత్పరయక్షనూలా ॥ధ॥ వరుసవావియులేక వారల వరుసగనుమదిగరుగజేసి గుణతుంగను కేళినిత్యము గాడుచుండెటి చంద్రరేఖను ॥గం॥ భాసురాప్యాటాశితంపురి వాసుడౌ యిప్పలపల్లి వంశ మల్లయాఖ్యునేలు శ్రీశివుండౌ మల్లికార్జుని సేవదప్పక గారుచుండెటి ॥గం॥

గీ॥ భృగుమహారుషిపౌత్రుడు నసమ్మదయుతుడు భావనర్షి చరిత్రంబు భా
సురముగ నాడబోయెదరనుచును నతిముదమున ♦ దెలుపగావచ్చి
యీసభా తేటపడగా॥

చెలివాక్యం

గీ॥ రాజివాక్షిరో సీయొక్క రాకడకను ♦ సంతసంబాయెగా నియ్యాచరి
తమిపుడు చేసిరెవ్వరు జగతిలో వాసిగాను ♦ వారినామంబు దెలుపు
మీవాంఛదీరా॥

ద్విపద॥ శ్రీకరంబైన భూలోకంబునందు ప్రాకటంబౌ శివంప్యాటనివాసు శ్రీమల్లికార్జుని సేవనెల్లపుడు తామసంబున నుల్లశిల్ల పద్మశాలీయుడిప్పలపల్లిపులుకు సంయుధర్మశాలి బాలయసుతుండైన యెల్లయాఖ్యుడు తానేపుమీరంగ పుల్లముకంజల్లనొకనాటి వేళ శ్రీకుంచు వైశ్యుంను చెరియాలవంశ సో డౌ బాగయను ప్రేమతో బిలచి నవినయంబౌ ప్పారసన్నుతిసల్పి భావనరుషికథ ప్రాకృతంబునను రచియింపుమని తానువచియించి సంత రచియించెనికథరమిణీయముగను॥ కాన్ప్రన

క॥ కృతిపతికి గ్రంధకర్తకు ♦ సతతము శివుడిచ్చుగాక సర్వశుభంబుల్
అతివనే బోయివచ్చెద ♦ హితమతివై సెలవునంగుమిందుని భాప్యా

దరువు - చాపుతాళము

వందనము సభవారికందరికీ పాదమున ॥వం॥ సందియములేక సెలవం దిర్పడి బోయివచ్చెన ॥వం॥ అల్లశివంప్యాటాపురి మల్లికార్జునుడిప్పల పల్లి యెల్లయ్యానేలు చెల్లేవయులుంచుమిక ॥వం॥

ద్వారకుడురాకడ దరువు - ఆది

ద్వారకుడనువినరా నేనిక ద్వారపాలకుడరా ద్వారకుడను నేవీరవిక్రముడ తారహారశృంగారతేజుడను ॥ద్వా॥ శిష్టులెవరుగాని వచ్చిన సేవలుజేసెదరా కష్టమునకనేకారణమడిగెద దుష్టులజూచినదునుమాడుదునే॥ద్వా॥ సూటిగానువినరా శ్రీశివసంప్యాటనిలయుడనరా నీటుగయొల్లయునెల్లవుడేలెటి పాటకచేలునినాత్మలోనమ్మిన ॥ద్వా॥

గీ॥ ఈసభామంటపద్వారమెలమితోడ ♦ గాచుచుండియునిటకగ్రి
గణ్యులెవరు వచ్చియుండినపూజలువరుసనల్పి ♦ కారణంబారయుగ
గోరుద్వారకుడను॥



మార్కండేయమహాముని రాకడ

క॥ శ్రీకంఠానుదలచెద ♦ నాకొసగుమినీదుభక్తి నాగసుభూషా పా
కారిదివిజసన్నుత ♦ లోకేశ్వరగిరిజప్రాణలోలమహేశా।

తెరలో దరువు - ఆట

శ్రీగౌరిహృదయేశ శ్రితజనరక్షక నాగకంకణభక్తపాలనా మానిమాంద్రిహృదయసఖేలనా ॥శ్రీ॥ పాకారివినుతగోపతివాహనారాధ్య లోకేశయనిన్ను వేడెదా భక్తినాకివ్వుమనిచాలామ్రొక్కెదా ॥శ్రీ॥ నీలకంఠత్రినేత్రసకలగోచరనీదు లీలాలెగానియాడుచుంటినీపన్నుచాలాయముగ బ్రోవుమంటిని ॥శ్రీ॥ ధరణిశివసంప్యాటపురమందునెలకొన్న పురహరవినుు నమ్మియుంటినీ పుణ్యప్రరుషామొల్లయనేలుమంటినీ ॥శ్రీ॥

ఙ్వ॥ గీ॥ ద్విజవరేణ్యులు మెవ్వరో ధీనిశాల ♦ కోరి సేవింతు తెర వెళ్ళి కొర
తలేకసేదు వృత్తాంతమంతయు మోదమలర ♦ యెపక్షగిం వుడిక్రృప
తోడ ముఖుడు నాకు॥

తెర వెళ్ళే దర్వు త్రిపుట

మానిచంద్రుడరా మానితమ్మృకండనుమా మానిసుందరా మానిచ ద్రుడను మహాదేవ్రునా మనమును నెప్పుడు మరిమరిదల చెటి ।మా। నామమును వినరా మార్కండుడనిక బల్ సేమముతో గనరా కాపుర్ర్రధముల నామమణచిటం నమశ్శివాయయని సభినుతిసల్పెటి ।మా। భాసురాంగుడరా శివంప్యాటపురీశుని దాసుడనాగినరా యీసమయంబున యెల్ల యూఖ్యనిక వాసిగబ్రోవగ వాంఛతో ప్రస్తిటు ॥మా॥

సీసార్థం॥ వినుద్వారరక్షనావిధ మెల్లనీతోడ ♦ తిన్నగా దెల్పెద ధీరవృత్తి భృగుఋషివంశుండు బుధుమృకండుండు ♦ వుట్టెను ఖువిజనుల్ బొగడుచుండ వేదశాస్త్రపురాణవిద్యలన్నియు నేర్చి ♦ వనజాక్షి యామరుద్వతిని పెండ్లాడి అతివైభవంబున అలరుచుమెకనాడు ♦ ।దర్వు। వ్యాసాదులానూగూడి యూ విధిలోకముజూడా వాంఛాతో జేరరాగను భాసురమూగద్వారపాలకులతనిజూచి వోనుగుణా వర్యనీదు వరసుతు లెందరనిన ॥వ్యా॥

సీసార్థ॥ పుత్రులు లేరనిపాగవారితో దెల్ప శ్రీహరిఋనివారు చెవులుమూసి యెంతపాపిష్టుండ వీ మృకండుండని వెడలగొట్టగ తాను వెడలియప్పుడు దుఃఖపూరితుడయ్యె దూరుచు తనవిధిగా ఆశ్రమంబును జేరి అతివతోడ యా వార్త దెలిపియు యాలోచనల జేసి దర్వు॥ యుపవాసవ్రతముసల్పిరి ప్పుడు పతిశేఖరుకై తపమొనరింపసాగిరి యాపరమేశ్వరుండు యప్పుడూ ప్రత్యక్షమయ్యె తాపసభక్త నీకుతగినవరమిత్తుననిన ।యు।

సీసార్థ॥ హరహరపరమేశ యఘనాశ యీశ్వర శరణుశరణయ్య నీచరణములకు దయసేయుమిక పుత్రదానంబు నాకన చిరునవ్వుతో చంద్రశేఖరుండు మునివర్య వినుమొక్క ముచ్చటగలదిందు వాసివన్నె యుగల్గువరసుతుండు పదియారు యేండ్లు బ్రతుకునుధరణిలో నదయుడు మూర్ఖుండునగు సుతుండు నూరు వత్సరములు నొప్పుగా బ్రతుకును కూరిమినొక్క సగొరుము సిన పదహారు యేండ్లు బ్రతికెడి బాలునిసదయాత్మ మొసగ శిచాలునను చు అడిగినవరమిచ్చి మూసదాశి వుడు ।దర్వు। చనియే కైలాసము కప్పుడూ ము

నివర్యాశ్రమంబు సమునసూనిలుజేరేయంతయూ ఘనముగాకొన్ని దినములు
గడచీనపిమ్మటాను జననమొందీతివారికిజనులుల్లసిల్లాగాను ||చ||

సీసార్థం|| యీరీతిజనియించి యిలవాసపదునైదు యేండ్లునవివాహంబు
యేర్పడంగ జననీజనకులంత సంతోషమునొసగా నెంచిదుఃఖమునవారలడ
లుచుండ వారలయార్తి నివారింపగాసెంచి స్థిరమైనయా యువ్రజలందుకోరకు
అడవికినేగి నేకటశిఖరి గంబు గల్పించుకొని పూజసల్పుచుండ యీరీతిగా
న్నాళ్లు యేసినపిమ్మట |దర్వు| శ్రీవాదూశ్రీబటిపెట్టి వచ్చియూనన్నా
చాలాహింసాలబెట్టిన వాలాయముమూగవాతివాక్యులకురుఘడియక నేఘాలానే
తూగ్రిమదినీ భజనజేయాచుకుంటే |శ్రీ|

సీసార్థం|| భటులంతటను తమపనిసాగనందున తమరాజుకడకేగి తత్తర
మున తెలిపినయముడంతదిక్కులుభయమొంద మహిషవాహనమెక్కి మ
రియునాడు వద్దకేతెంచియుకడిగరంతులు సేయ ఘట్టిగాలింగంబుబట్టుకొంటి
కాలుడప్పుడు తనకాలపాశముచే హరహరరక్షింపుమనుచు వేడ ఘటఘట
లింగంబుబగిలిశ్రీశివుడంత ప్రత్యక్షమైయమునిబాలదోల శంకరుగనియేను
సన్నుతిసల్పిన |దర్వు| అల్లాదీవెనలిచ్చెహా మార్కండేయునీవూ చల్లగావ
ర్ధిల్లామనేను వుల్లమలరంగయిప్పలకల్లీ ...య్యా నేలూ మల్లికార్జును నా
దుమనమూననిగ్మియుంటి ||అల్లాదీవేన||

దర్వు - ఆది

మునికులకాంబుధిపూర్ణచంద్రుడా మృకండమునిపుత్ర...సూనుడ
ఘనతదకీర్తి...ధ్యానసమ్మతబోధసుతను నేనికే |ము| నిండూవే
దూకమదిగైతేరగా ...కుండలీభూషణునికోర్కులూరగాయుంజతురగు
మార్తాండలింగమిపిన చంద్రకిరణప్రచండ తేజుడను|ము| అష్టాంగయోగములసా
ధించితీ ఏకః ష్టాతోషంచాతురినేంజపించితీరకష్టమునక ప్రాణయామపత్రిక్యాహార
మిష్టముతో నేనలసెరవేర్చితీ |ము| మాటికిసజ్జనులాగోష్టిగోరెదా శివం
ప్యాటానిలయూనీనిత్యబొదజాసీటుగనెల్లయ్యానిలపోషించేటి హాటకచే
లునినాత్మలోదలచెద ||ము||

ద్వాందునికి మార్కండేయునికి వాదం దర్వు ఆది

ద్వా|| వందనము దెమునివర్యనీదుపద వనజములకు సత్యేదనేమూ సందే
హింపకసరగునదీవెన లందిచ్చియునీదయజూడూ ||వంద||

మా॥ ఆశీర్వాదమునిస్తిని ద్వారక అనంతముతో గైకొనుమీ యీసమ
యమునొకకోరిక గలిగియు యిటువస్తిని తెల్పెదవినుమీ ।అ।

ద్వా॥ మునినాథా యాతని పెట్టిదోకా వినుసి పుణ్యవేడుకతోనూ అను
మానింపక తెల్పుడి నేసిర సావహించి నెరవేర్చెదనూ

మా॥ వర బ్రాహ్మణులను బిలిపింపుము సత్వరము ననీవింతటితోనూ కర
ము పుత్రికామేష్టి యజ్ఞమును కడుముదమున జేయగ వలయు

ద్వా॥ హాటకచేలుని నాత్మలోన నమ్మియు అవనిసురుల శోక్కెచ్చెదనూ
నీటుగ యెల్లయనేలువారు మీ మాటవప్పుజాలను నేనూ

వ॥ ఇటుల ద్వారకుటు మార్కండేయుని వద్ద సెలవు గైకొని బ్రాహ్మణు
లకై వెదకుచు వచ్చుచుండ

బ్రాహ్మణుడు రాకడ దరువు

భూసురుడను వినరా నేనికి పుణ్యవంతుడను రా కాసుపీసమున కాపుజెంది నే వాసిగ జనులకు జోష్యము చెప్పెద ।భూ। వేదము నేర్చితి రా శాస్త్రభేద మెంగితి రా వాదము జేసెటి వారలందరిని కాదని పించెటి ఘనుడను రా నే ।భూ। మారసుందరుడరా నే కడు పారభుజించెద రా పూరు నాయులా నీయూలు పప్పు గా రేలు నేతిబూరెలు భుజించెద ।భూ। సత్యము నమ్మితిరా నే వాసత్యము కోర్వనురా నిత్యము యెల్లయనేలు పరమశివు నత్యంతము నా యాత్మలోనమ్మిన ॥భూసుర॥

కందార్థం॥ కాసిచ్చిన గ్రహచారము వాసిగ నే జెప్పువాడ వసుధాస్థలిలో ఈ సమయమెవ్వరడిగిన రాసులగణితంబు మేషా ।ద। రాసీ మొదలుగనూ వ్రాసియు లెక్కా చేసి గ్రహములనూ మాసాబ్దములభుక్తి మరిమారి శోధించి వాసిగ చెప్పెద వారివారికి మేషా ।రాసి।

వ॥ ఇట్లు బ్రాహ్మణుడు వచ్చినంతలో ద్వారకుండేమనుచున్నాడు

క॥ దండము భూసురపుంగవ ♦ దండము విద్యావిశారదా నీకిపుడున్ నిం
డుము వేలంబుతో మిము మార్కండేయుడు బిల్చెనుమ్మి కదటురంతీ

యీరీతి ద్వారకుండు విన్నవించిన బ్రాహ్మణోత్తముడు తనకొ
మారులం జూచి యేమనుచున్నాడు

క॥ వాగీపుల్లం బోట్లూ ♦ యేరా యెటుబోయెనిప్పుడు యొంకం బోట్లూ
ద్వారకుడు బిల్వవచ్చెను ♦ రారా మార్కండమౌని రమ్మనెపదరా

వ॥ యిటుల బ్రాహ్మణులువచ్చి మార్కండేయునకువందనం బాచ
రించి యేమనుచున్నారు

బ్రాహ్మణులకు మార్కండేయునకు వాదం దర్వు ఆది

బ్రా॥ మమ్మెందుకనిమీరు మరి వేగబిల్చితిరి మౌనిచంద్రా వేగసమ్మ
తితో అట్టిసంగతి దెల్పుడిమౌనిచంద్రా

మా॥ ఘనమైననాకకోర్కెగలిగెనాకిప్పుడు భూసురాగ్రిణి మీతో
పనిబూనివినిపింతు పరగయావిధమెల్ల భూసురాగ్రిణి

బ్రా॥ యెటువంటికార్యాము యెంతయునావక మౌనిచంద్రా మీరు
తటకూనదయచేసి త్వరగ దెల్పుడిమాతో మౌనిచంద్రా

మా॥ పుత్రికామయిష్టిప్రాసితి సేయగ భూసురాగ్రిణి నాకు వస్త్ర
సంతతిగనవాంఛగలిగెనయ్య భూసురాగ్రిణి

బ్రా॥ ఆలాగైననాకుఆనందమాయెను మౌనిచంద్రా భువి ఫాలలో
చనుభక్త బ్రహ్మచారివినీవు మౌనిచంద్రా

మా॥ యేమేమిగావలెనుయజ్ఞసామాగ్రిలు భూసురాగ్రిణి యింకనే
మాముదప్పక ప్రేమాతో గెల్పుమిభూసురాగ్రిణి

బ్రా॥ క్రమమెప్పమూడు గుండములు ద్రవ్యంబు చూడి మౌనిచంద్రా వే
గ సమిదేలు నాజ్యంబు సమకూర్పుమిప్పుడు మౌనిచంద్రా

మా॥ ఆలాగెవస్తువులన్నీ సమకూర్చితి భూసురాగ్రణి స్వామియిలలో
యెల్లయనేలు యీశానిసాక్షిగ భూసురాగ్రణి

బ్రా॥ వ॥ మునివర్యా అటులైన మహాసంతోషము హోమా
ము సేయుమంత్రములను చెప్పుచున్నాను వినుము

మా॥ వ॥ స్వామీ విధివిధానముగా పుత్రికామేష్టిసిచేయింపుము

బ్రా॥ భూస్వాహా-భువస్వాహా-సువస్వాహా- భూర్భువః స్వాహా-ప్రజాప
తయ ఇదన్నమమ-అగ్నె బలింద దాతి- ఆజ్యము ఆరుమారులు స్రుక్స్రువముల
తో వేల్చుము-దక్షాం స్తగస్యై-వా త్రిగర్భం ఋతిచిరుయేన్నమమ. మంత్రము
లు-సూర్యాయస్వాహా-చంద్రాయస్వాహా- అగ్నయే కవ్యవాహనాయస్వా
హా యింద్రాయస్వాహా యమాయస్వాహా వరుణాయస్వా-కిన్నరాయస్వాహా
పశుపతయేన్నమమ

సంధి.వ॥ యిటుల పుత్రికామేష్టియజ్ఞము విధివిధానముగా గావించిన

అట్టి యజ్ఞకుండమందుండి యగ్నివలె తేజరిల్లుచునిద్దరు బ్రాహ్మణబాలురు వెడలివచ్చిరి ఆర్త్విజ్యమునొనరించు బ్రాహ్మణులు సంతోషించి మార్కండేయుని దీవించి వెడలిపోయిరి యిట్టుల కొన్ని దినంబులు గడచిన పిదప



భావనఋషి-పంచపుటి రాకడ

ఉ॥ మ్రొక్కెద శ్రీపతీశునకు ♦ మ్రొక్కెద శారదదేవిభర్తకున్ ♦ మ్రొక్కెద పార్వతీశునకు ♦ మ్రొక్కెద నాకపురీనివాసులన్ ♦ మ్రొక్కెద నా ఘనసజ్జనుల ♦ మ్రొక్కెద నారదవాల్మికాదులన్ ♦ మ్రొక్కెద నా సుసద్గురుని ♦ మోదములర్పగ నాయనంబునన్.

తెరలో దర్వు ఆట.

శ్రీశైలవాసా ఆశ్రితజనరక్షక - వామదేవా - శశిధరనీకిక శరణు శరణుస్వామి - వామదేవా - అంగభస్మమృగచర్మాంబరాధార - వామదేవా - గంగాధరా నాగకంకణశోభిత - వామదేవా - నీలకంఠ త్రినేత్ర నిఖిలలోకేశ్వర - వామదేవా - భక్తపాలిటిదొరవై నన్ను పాలింపరాదయ్యా వామదేవా - హాటకచేలా నిన్నభినుతి సల్పెదను - వామదేవా - శివంప్యాటే శిఖుప్పలపల్లి యెల్లయాపోష ॥వామ॥

ద్వార-క॥ పరుగునప్పుడెయు మీరలు ♦ హరహరా [illegible] శ్చర్యంబో ♦ తెర వెడలి మీదు మిచ్చట ♦ వరగు [illegible] సభ మెచ్చగను.

తెరవెల్లె దరువు

పంచాపుటిభావనరుషులముర - ద్వారాకమేము - పంచాభాణూ ని తేజులమురా॥ పంచభూతాత్ములు పంచతన్మాత్రిలు - మెంచిమెరిగిసా ధించినవారము ॥పం॥ అజ్ఞానరహిత సుమ్మగనరా - మార్కండునివలన - సుజ్ఞానంబుదయించినవారమురా - సుజ్ఞానంబున సురగురునాజ్ఞచే - ప్రజ్ఞ గలిగియిల పరిబలినవారము ॥పం॥ వాసికెక్కినవారలమురా - శివంప్యాట పురీసీ - వాసు నెప్పుడున ల్చెదమురా - భాసురయిప్పలపల్లియెల్లయును - యీవమయంబున యికరక్షించెటి ॥పం॥

భా-ద్విపద॥ ద్వారక వినర యాశ్రదద్విజులలోన-వరమునిమార్కండ వరుడుతానపుడు-యింపుగపుత్రికామేష్టియజ్ఞంబు-వాలాయముగజేయ వరునగానందు - జననమొందితి మోరిజనులుల్లసిల్ల - అనలతేజముకన్న అతిసుందరులము - భావనుడునాపేరు పరగమాయన్న - సావధానియితండు సరసుపంచపుటి - దుష్టదానవులను దునుమాడిముందు - సృష్టికిపరితిస్సృష్టి సృజయించెదముర.

పంచపుటి భావనరుషి దరువు ఆది.

పద॥ పంచపుటినాతు దేయుడనురా - ద్వారాకవినరా - అంచితమైన తేజుడనురా - మించిమించిథళికించుఆయుధము- లంచితముగధరియించిన వాడనె ।పం।

భా। భావనరుషిసీనేనువినరా - వాశారిద్వారక భావజుకన్న సుందరుడరా - యావసుధను చైత్యావళిద్రుంచియు-దేవతలచె బల్ దీవెనబడసెద ।భా।

పం। పంచాశకమలమలామురముగాంచీ - నిష్టయునిలిపీ - పంచాశరంగూలతపముమించీ - అంచిత మొప్పగ అవనిజనులకూ - మంచిగుణము బోధించెటివాడను ।పం।

భా॥ యెల్లాలోకములాశిష్టుడనురా - యిప్పలపల్లీ- యెల్లయ్యనేలు దునిత్యమునురా - కల్లగాదునాయుల్లమునందున మల్లికార్జునుని మరిమరి దలచెటి ।భా।

వ। యిటుల పంచపుటి భావనరుషులరుదెంచిన మార్కండేయుం చుచుచున్నాడు.

పంచవుటిభావనరుషికిన్ని మార్కండేయునికిన్ని
వాదం-దర్వు-ఆట

మా॥ తనయులు - యిటురండీ మోదమునా ॥త॥ తనయులారారండి నాకడ త్వరితమానంగతులుమీకిక - వినగదెల్పెద తేమకలరగ - ఘనము నందనుమాన మొందక ॥త॥

కొ॥ వందనంనాయన్న నీకిపుడూ ॥వం॥ వందనంతండ్రి నీపాదారవిందములకర్పించువారము-యిందుశేఖర భక్తమణి మమ్మెందుకని యిటుబిల్చితివో కా ॥వం॥

మా॥ చల్లగావర్థిల్లుడిమీరూ ॥చ॥ చల్లగావర్థిల్లి పద్మశాలురై మీరయి తెముందుకు - యెల్లలోకములందుకీర్తిని- యేపుమీరవహించుడింకను ॥చ॥

కొడు॥ మీరలూపచియించీనతీరూ ॥మీ॥ మీరలునుపచియించినట్టులమేరలేకచరింతుమీధర - కారణంబది యేమొమాపై కరుణతోడను విన్నవించుడి ॥మీ॥

మా॥ కల్లలూబల్కగబోకుడెపుడూ ॥క॥ పుల్లమునురంజిల్ల పార్వతి వల్లభునిభజియించియుప్పల - పల్లి యెల్లయునేలుడెప్పుడు - పరమసంతోషంబుతోడను ॥క॥

వ॥ యిటులబల్కన మరల మార్కండేయుండేమనుచున్నాడు.

వాదం దర్వు-ఆట.

మా॥ తనయూలుమిమ్మునే-మునులూబాగుడగంటిబాలులారయింక - పనియొకట్టున్నాదని పరగదెల్పెదమీతో బాలులార.

కొడు॥ మాయందుదయవుంచి మరియేమికార్యాము తండ్రిగారు- వేగ పాయాకచెప్పుడు పాయంబుయోచించి తండ్రిగారు

మా॥ ముందులక్ష్మీశుని మోదంబుగనువేడి బాలులార - వేగ అంబూడిమీరాలు అతనీచెవరమూలు బాలులార.

కొడు॥ మీరుజెప్పినయట్లు మేటిశ్రీభర్తచే తండ్రిగారు - తగిన వరమూలగొనిమేము వసుధశీలసిల్లేము తండ్రిగారు॥

మా॥ కరమొప్పవస్త్రాలు కడుచిత్రములతోడ బాలులార - చేసి సురలాడు మునులాడు సమర్పించూడి బాలులార.

కొండ॥ మేతైనవస్త్రము మేదినిరచియించి తండ్రిగారు - వేగవా ల్లాయమునగమీరు వంశంబునిలిపేమతండ్రిగారు

మా॥ అలాగంబునవారు ఆనందమూయెను బాలులార - మీరు రే లూ శివ్వపల్లి యెల్లయ్య నెప్పుడు బాలులార.

వ॥ ఇట్లుల వచించి మార్కండేయుడు భావనరుషింజూచి యే [illegible]మన్నాడు.

సీ॥ భావనావినుమియేన నువంచపుటియు ♦ నేగుమారముతపముకై నేర్పు
తోడ - నీకుజెప్పినకార్యముల్ నిక్కముగను ♦ చక్కబెట్టుముభు
విజనుల్ సన్నుతింప

వ॥ ఇట్లుల మార్కండేయుడు పలికి పంచపుటితో గూడ వెడ లిపోవుటయు నటుపిదప భావనరుషి తనతండ్రియాజ్ఞానుసారంబుగావిష్ణు దేవునిచే వరంబువడయంగోరి నడేక ధ్యానంబున.

భావ-దర్వు-ఆట

శ్రీలక్ష్మీరమణా - మాంపాలయ క్షీరాబ్ధిశయనా - నీలనీరద వర్ణా నిఖిలలోకేశ్వర - వాలాశిరుముగనాదు వాంఛలీడేర్పుము ॥శ్రీ॥ మణిమ యభూష - భక్తసంపోష - కుంజలభాష - ఫణీవైరివాహాన పద్మలోచనని దు-గుణమూఅవణేంప గురుతూదెలియదుస్వామి ॥శ్రీ॥ నినునమ్మినాను వస్త్రములూకల్పనజేయగాను - ఘనశివంప్యాటపురిగరళకంఠునిసఖ - పని బూనియెల్లరూను పరగబ్రోచెటిదేవ ॥శ్రీ॥

వ॥ ఇట్లుల ప్రార్థించుచున్న భావనరుషిభక్తికిమెచ్చి శ్రీమన్నా రాయణుండును అంతర్యామిగానుండి యేమనుచున్నాడు.

నా-ద్వి॥ ఓరిభావనరుషి యొప్పవీతపము - కూరిమిగాంచితికో ర్కెలూహెచ్చ - వచ్చితివరములనిచ్చెదగోనుము - సచ్చరిత్రాయిడిజ రుగుశుభంబు - నూలులేకనునీవుబేలుపోనంగ - యేలనుమాన్నాభియాపద్మ తంతు - గొనిపోయివస్త్రముల్ గోరికసేయు - ఘనులకుసంతుష్టి గలుగు యామీద - పద్మమందలితంతు పరగనిచ్చుటను - పద్మశాలియులనబరగు దురిలను - కొండాకతారలు యొందాకశశియు - సందాకచిరకీర్తినందు దూరయ్యా॥

వ॥ ఇట్లుల వచించి పద్మనేత్రుండు పద్మతంతుఁ నొసంగినవి

గైకొని భావనఋషి సంతోషచిత్తుడై వచ్చుచుండుటయు నింతలో



కాలసేనుండను రాక్షసుండు రాకడ.

కాలసేను దరువు

ఇలలోనెల్ల అసురాళిమిత్రుండా - సేబలురంగరణజయశూరుడా .. ఫల
మౌనివసతూలబట్టిఖడ్గంబూన - తలలూఖండించేటి దైత్యాధిరాధూడ॥ఇ
పావనవాదిసురలాబట్టెదా - దండిభూసురులను జక్కబెట్టెదా - యీనసమ
యంబున యీరేడుజగమూల - గాసింపజేసేటి కాలసేనూడ ॥ఇ॥ పం
చాయుధంబులబట్టితి - పంచంబునేచంక బెట్టితి - అంచితంబుగసేనాలం
దారుగోలువాగ - మించిమాసభకూసె తెంచితినాడర ॥ఇ॥ ధరణిశివపంపా
టవాసునీ - నిత్యదళచేదనేసర మునిని - నిరతంబు యెల్లయ్యసేలూనాడను చూ
సే - మరువాకనూదియుంను పరిమారివేడెద ॥ఇ॥

వ॥ యిట్లువచ్చిన కాలసేనుంజూచి ద్వారకుండే మనుచున్నాడు.

ద్వార-క॥ మిడిగ్రుడ్లుమింటికెగయుగ ♦ వడిబెట్టుచుమీసములను ♦ వడివడి
రాగ ♦ ఝడిసితినేమదినిప్పుడు ♦ తడయక నీచరితమెల్ల తె
గవిన జెప్పుమా

కాల- ద్విపద॥ వినరద్వారక నీవు వినుతించినట్టుల ♦ పనిబూనివినుము
వింతు పరగనాహాతక - వాలాయముగ రాక్షసాళినాయకుడ - కాలసే

సంశన ఘన బాహుబలుఁడ - శస్త్రంబుఁ ఝళిపించి జగతిఁ బాలింతుఁ - వస్త్ర
ములఁ గల్పింప వాంఛయుఁ గలిగి - పద్మనేత్రుని నాభి బరగుచూనున్న - ప
ద్మతంతువుఁ గొన భ్రాంతితోఁ వస్తి ♦ వీరల నా సేనపేరులు వినర - కోరి తెల్పితి
నీదు గుణముకుఁ మెచ్చి

వ॥ యిట్లనుచున్నంతలో నొక రాక్షసుండరుదెంచి కాలసేనునకు దండప్రణామంబులాచరించి యేమనుచున్నాఁడు.

రాక్ష-క॥ దానవాధిపవినుమింక త్వరితముగను ♦ బాహుబలుఁ డెవ్వఁడో కా
ని పద్మతంతు ♦ తీసుకొనిపోవుచుండెను తీవ్రగతిని ♦ వచ్చిదె
ల్పితిని పళ మొకో వాని గెల్వ.

వ॥ యిటుల యా రాక్షసుండు పచించిన కాలసేనుండతి రౌద్రాకారుండై మింగిగ్రుడ్లు మింటికెగయ ఖిన్నంబుల దువ్వచు ఖడ్గాయుధంబు కేలంబూని యేమనుచున్నాఁడు.

కాల దరువు

యేఁడీరా యాకృత్రిముఁడు యేడిరా - యేడిరా యాకృత్రిముఁడున్న జాడ
తెల్పు వేగిరంబున - వాడిశరజాలంబులేసి - సేదువానిద్రుంచెదాను ।యే॥
దుష్టుఁడూ - యీధరలోన భ్రష్టుడూ - దుష్టతనము చేత యిట్టి చేష్టలు జేసిన
వాని - కష్టమునకద్రుంచి క్షణమున కాలు ఫురికంపింతుచూడు ।యే॥ మళ్ళ
డీ రాక్షసులంతవిరాటు - మళ్ళడీ - మల్లుడయితె నేమి వాని మళ్ళచూడక
ద్రుంతుయిప్పల పళ్లిమొల్లయు నేలువాడఁగు - మళ్ళి కాజ్ఞ నుజేగలంతు

వ॥ యీరీతిగా దుర్వార్భాటంబులం జేయుచు భావనఋషిం ధిక్కొని కాలసేనుండిట్లనుచున్నాఁడు.

కాల-క॥ వోరీద్విజకులజాతా ♦ వ. కొద పెక్కడికినీవు బలుఁడవునయితే ♦
రారా యుద్ధము సేయఁగ ♦ కారణముగ నిన్ను బట్టి ఖండలుగోతుఁ॥

భావనఋషికిన్ని కాలసేనునికిన్ని వాదం దరువు.

కాల॥ ఓరి మన్మదము చె పీవిటు జేరి - పరసీరుహతంతును గోరి - గై
కొనిపో వుటతగదోరి - పారిపోకనిలు శూరుఁడవయితేను - ధారుణిసూల్చె
ద తప్పకనిన్నిక ॥శ౦॥

భావ॥ రారా యుద్ధంబు సేయనిటు రారా - మాటిమాట లేలవో క్రూ
రా - తరుణంబు హెచ్చెనీకురా - పారిపోక దుర్భాషలు బలికితె - ఘోరా

అస్త్రంబునఁగూల నేతునిక - రారా

కాల॥ వీనూ కాలా సేనుడను యేనూ - దనుజాదినాయకుసందాను - నినుహతమొనర్చనిదిబోనూ - మానరోసీ యుద్ధకుతసంబున - వ్రానిద్వంతుని కభూసురబాలక ।వీ।

భావ॥ నీపూనవన్నెవరసమదిదలచేవ్వా - భావనరుషియనిదెలియావు సావధానుడవుగా లేవ్వా - కావరము చెనిటుగంతులువేసితె - యీవసుధలోని న్నిపుడువధించెద.

కాల। వచ్చెచూడర నీపైగదవచ్చె - యింతటిలోమదమిటుహెచ్చె - పూరుకున్ననుమాటలుమించె - తుచ్ఛుడవగునిను ధ్వంతుక్షణంబున - చెచ్చెరతంతును జేకొంచబోయెద ।వ।

భావ। చూడూ వాయువ్యాస్త్రంబిదో నేడూ - వచ్చెనరిపృనదిది చూడు - నీప్రాణంబులగాపాడు - యుద్ధకుతసంబున మిడుకుచువస్తివి - కసతేకెదు నీకర్మముమూడెను.

కాల॥ వాసా శివంపాట్యపురీనివాసా - విశ్వేషుడచిద్విలాసా - దోసముతెన్నకు కైలాసా - - వాసయెల్లయనువరుసతో నేలిన - యీశుడవనినే నిలనమ్మితిగా ।వాసా।

వ॥ యిటుల అఘోరంబుగా యుద్ధంబుగావించుచు కాలసేనునిం జూచి భావనరుషి మరిన్నీమనుచున్నాడు.

కాల_భావ-వాదం-దరువు-ఆది

భా। క్రూరకర్ముడరా వేరా - నిన్నిప్పుడె - కూలదన్నెదచూడరా శూరుడవనినీవు మీరిపలికెదావు - ధారుణికూల్చెద తప్పకనిన్నిక ।క్రూ॥

కాల। గంతులువేయకురా - నిన్నిప్పుడెవంతూజ పెదచూడగా - చింతలేకబలవంతుడవనిపద్మ - తంతూగైకొనినీవు - చిల్లిపోయ్యెదవోర ।గ।

భా। వచ్చెచూడర నిప్పుడూ - దివ్యాస్త్రంబువసుధ తల్లడమొందనూ - తుచ్ఛుడవగునిన్ను ధ్వంతుక్షణంబున - చెచ్చెరసీపెంచు జొచ్చెదవిడువాను ।వ॥

కాల। పనిబూనినిను ద్వంచెదా - దైత్యులకెల్లబలుమోదమొనరించెదా - ఘనుడావయితెనీవు కదలాకనిల్వుమి - కనుగొంటునీకేళ్ల కాలసేనునిదెబ్బ ।ప।

భా॥ తలచుకోరనీవిక - నీమనమూనతలిదండ్రులెవ్వారోకా - కీ లాజాలలుకుంటికెగయూచువచ్చెరి - కీలూడబెరకూనా గ్నేయాస్త్రమిదో చూడు ॥భ॥

కాల॥ అయ్యయ్యోహతమైతిగా - బాలుండెంతో అసహాయశూరూడుగా - చెయ్యనరక్షించి చేపట్టువారెవరు - యిద్యోడబ్రోవుమెల్లసెయ్య నేలినదేవ ॥అ॥

వ॥ ఇటుల భావనరుషి చాదుర్యంబు కాలసేనుపం ద్రుంచి సంతోష చిత్తుండై తననిజస్థానంబుంజేరి

భా-కందార్థం॥ సిరిభతతావరముచేతను - పరమానందంబుతో శుభా సురముగనే - గురిపద్మతంతునిచ్చియు - దరువు॥ మురిపెముతోవస్త్రములు నూ - మును తెల్లామెచ్చా - పరివరిగతులా - ప్రొద్ధూలుమెచ్చా - నాతా యణునకీది యరుణాగరుడధ్వజము - పరమేశ్వరునకు గోపతిధ్వజమును యిది॥

కందార్థం॥ పలువిధచ్ఛాయలతోడను ♦ నలువకు హంసధ్వజంబు న యము మొప్పర ♦ వలనొప్పలక్ష్మిభారతి ♦ కిలదుర్గకు వస్త్రవితతి॥ దరువు॥ యేర్పాడునట్లు - హరిహరులాకు యులదూమ్పట్లు - సురలాకు మునులాకు సూటిగన్పడునట్లు - పరమానందము మీర పంచరంగుల మెట్లు ॥యేర్పాడు॥

వ॥ యిటుల అనేక చిత్రవిచిత్రంబులగు వస్త్రంబులుగల్పించి ము ప్పదిమూడు కోట్ల దేవతులకర్పించిన వారలువిగ్రహించిరిగాని శంకరుండవి గైకొనక తన కవిడగవని పులిచర్మంబు వస్త్రంబుగా గోర భావనరుషిసం తోషించి అట్లెదెచ్చి యర్పింతునని యాపరమేశ్వరునకు వందనంబాచరిం చి తన యాశ్రమంబు జేరి

భావ-గీ॥ పురహరుడుగోరినట్టుల పులులద్రుంచి ♦ వాటిచర్మంబుదీసియు వరుసగాను ♦ అర్పణము జేయవలయు కైలాసపతికి ♦ గాన నేవే టమార్గంబు కదలువాడ.

వ॥ యిటుల భావనరుషి పులిచర్మంబుదెచ్చుటకై వేటమార్గంబు బటులుదేరటయు తదనంతరంబు

సూర్యుని వేషం రాకడ

క॥ శ్రీపార్వతీమనోహర ♦ కాపాడుముమమ్మునెగ కరుణసముద్రా ♦ ప్రాంశుద్ధనీదుభక్తియు ♦ ప్రాపుగమ్మదిదలతునయ్య పార్వతిలింగ.

తెరలో సూ-దరువు ఆది

వేడ్కలెసు పద్మమిత్రుడా - దశదిక్కులాను - వెలుగతన తేజము ల్లాను - వెడలెనూ శత్రులై తెగడగడవణకగాను - కడు వాడిం తు వింతగాం చీకంతోషమొందు ॥వె॥ వేదాముచదువువిప్రులూ - యిరుపక్కలందూ - వాదాములాడుచుండానూ - భేదంబూలేకసృష్టికి యాధారుడా మహాత్మ్యుడు - మోదంబుతోడ సురలూమునులు గొనియాడగాను ॥వె॥ ధారుణిహ్యాటకేవంపూరి - నిలయూజాహరునీ - కోకితలచూడు మరిమూరి - ప్రల్లాములరంగ యిప్పలపల్లి తెల్లమ్యానేలు - మల్లికార్జునితనమునమూనకల్పచూను ॥వె॥

ద్వి-గీ॥ హాహాహామీరలెవ్వరో అవనిలోన ♦ యిట్టి తేజంబుగలవారిసొ
దుగాన ♦ నాకపూర్వోసులోమీరు ప్రకటముగ ♦ తెలియజె
ప్పుడీ తెరబైలుచేసి దేవా.

సూర్యుని-క॥ ఆరీతిగ తెరవెడలియు ♦ ద్వారకనీవడిగినటుల దగనావార్త్మకా
కౌశికమిగాగదెల్పెద ♦ సారెకుసభవారువినగ సంతోషముననా

సూర్యుడు-తెరవెళ్ళేదరువు త్రిపుట

సూర్యుడను - యార్యులకెల్ల - కార్యుడాను సూర్యుడనేనిక కార్యకార్యముల - ధర్మార్థములతోడను ఘనపరవేర్పాటి ॥సూ॥ ధీరుడాను - శదకబలశూరుడను - శారపోగసుకుమారసుందరా - కారుడమణిప్స్తిహిదకిరీటుడ ॥సూ॥ మేలుగాను జగతినెల్లనేలెవాను - చాలగబ్రహ్మవిపీలికాదులకు - యేలుమనికనే నేకభావమున ॥సూ॥ వాసిగాను - శివంపాటువాసుమేనూ - యీగమాయంబున వెల్లయునేలెటి - వాసవనుతున్లాసముగొటి॥

ద్విపద॥ వోరిద్వారకపినువను యొప్పగానిపుడు - ధారుణిస్పృజించుచు ఖ్యాతవంశమున - కశ్యపబ్రహ్మకు గలగినవాడ - పశ్చిమలోకవాబ్బలసినరీతి - నడపుదుభానుడ నందురినాపేరు - గమనదిఖ్స్రలు గలుగుటావెల్ల దినముయేర్పరచుట దినమణియందురి - ఘనముగసురలును కడుయోతువరులు - శూరులనను ప్రీతి జూతుసభాత్రి - యాక్యలకెల్లను యాదిత్యుడనుర - కడుప్రసిద్ధుడనుమ్మి కంజభవాది - పండరిందురిలకీత్తి గొనియాడుదురరా.

దర్వు ఆది

వినరా తెలివొందినీవునూ - ప్రభాకరుడనునన్ - గనరా మోదంబు
తోడనూ - ఘనతురగము లేడును విలసిల్లెటి - మణిమయరథమున దినము
చరించెద ॥విన॥ పాకశాసనుడాదిగా - సురమునులున్నూ - ఏకనిష్ఠాతో
ఉల్లాసముగా - ఆకమలాత్ముని సభినుతిజేయుచు - ఏకచక్రముగనేలుదునీభువి
వి॥ కమలాబంధుండవినరా - పశుపక్షులుబ్రహ్మాదు - లకుమువాగంబాడువాడ
గా - విమలాభ్రావలిలో వేడ్కధరించితి - అమితబలాఢ్యుడ యాదిత్యుడనే
ని॥ మాటికిని [illegible] - శివంప్యాటపురీశుడా - సాటకచేలునిదల్తు
నూ - సాటిగఋషులపల్లెయందున-నీటుగబోరగ నిటకేతెంచితి ॥విన॥

క॥ ఈమానినినాభార్యయు ॥ నామీదనుభక్తిచేత నలరుచునుండున్
కామసుఖంబులకెల్లను ॥ ప్రేమంబుబంగారుచ్ఛాయ పేరును
వినరా.

ద్వార॥ ప్రభాకరమహారాజాపరాక్ - ఛాయాదేవిమనోరంజనప
రాక్ - భూమండలాధిపరాక్.

సూ॥ శబాసు బలేశభాసు.

ద్వార_దర్వు-ఆట

రవిరాజగూర్చుండుమా- మోదంబున నవరత్నపీఠంబునా - భువి
జనులందరుపూజలుసేయుగ - దివినుండిసురలంత దివ్యాబ్జములుజల్ల ॥ర॥
పండితవరులాదిగా ప్రస్తుతిసేయు - నిండువేడుకమీరగా - చండకిరణుడ
ప్రచండతేజుడవు- మండితగుణధుర్య మకుటకుండలధార ॥ర॥. వాగంగ
నలునాడగా - వనుసతో బేరివాయిద్యములుమోయగా - ధరణిశివంప్యా
టధామునినకుసీవు - మురయూహ [illegible] మోదంబుతో నేలు ॥ర॥

వ॥ యిటుల సూర్యుండు సింహాసనాసీనుండైయున్నంతలో నాతని
భార్యయగు ఛాయాదేవి యేమనుచున్నది

ఛాయాదే-గీ॥ ప్రాణనాయకమ్రొక్కెద భక్తితోను ॥ నామనంబుననొ
కకోర్కె నలరియుండె ॥ విన్నవించెదమీరలు వీనులలర
యాలకింపుడిమన్నించి యతులితముగ.

ఛా-వ॥ ప్రాణేశ్వర నామనంబున నొక కోర్కెగలిగియున్నది దా
ని మీతో వచించెద కావున మన్నింపవేడుదాన

సూ-వ॥ ప్రాణేశ్వరీ యేలయిట్లు పల్కుచున్నదానవు అది యెట్టి సంగతో నిధానముగా వక్కాణింపుము.

సూర్యునికి ఛాయాదేవికి వాదం దరువు-ఆట

ఛా॥ మనవియొక్కటిగలదు మన్నింపవలెమీరు ప్రాణనాథ - వే గవినుపింతు యీవార్త వేడ్కమీరగ ప్రాణనాథ

సూ॥ మదవతిమీయొక్క మాటమన్నించితి ప్రాణనాయకీ - వే గవిదితంబుగనునాతో విన్నవించుమినీవు ప్రాణనాయకీ॥

ఛా॥ కరమొప్పమనసుతకు కల్యాణమును సేయ - ప్రాణనాథ త గిన వరునెందుజూచితో వసుధీశ తెల్పుమి ప్రాణనాథ

సూ॥ పసిబాలదానికి పరిణయమేలనే - ప్రాణసాక్షి - నోబిసరుహ నేత్రినీ బేలతనముమాను ప్రాణసాక్షి

ఛా॥ నవయవ్వనులయింట నటులుంచగరాదు - ప్రాణనాథ యీభువిలోనపకీర్తి పూనివాటిల్లును ప్రాణనాథ

సూ॥ సఖినీదుబుద్ధికి సంతోషమాయెనె - ప్రాణసఖి - నేనికభ ద్రపతిపెండ్లి యింపుతోగావింతు ప్రాణసఖి.

ఛా॥ మీకుతెలయనిమాట మేదినీగలదెందు - ప్రాణనాథ- యిట్టి లోకపాలితజీవకోల మొక్కెదనీకు ప్రాణనాథ.

సూ॥ భాసురముగశివంపాటనివాసుడా - ప్రాణసఖి వేగ వాసీగ నెల్లయ్యే పోషూడెగలడింక ప్రాణసఖి

వ॥ అని యిటుల మరిన్ని ఛాయాదేవి యేమనుచున్నది.

సూర్యునకి ఛాయాదేవికి వాదం రూపకం.

ఛా॥ ప్రాణేశమనచిన్ని బాలామణినియిందు - నాణెంబుతో బిల్వ నంపూడిమీరు.

సూ॥ అతివరోవినుభద్ర - వతినెందుకనియిటకు - అతివేగరప్పింప నదియేమిపనియూ

ఛా॥ తనయామనమునసావర్ణి - తాగోయుండెనో - పసిబాలినడ గీన బాగుండూవినుమూ.

సూ॥ వరసుతపనుదగిన - వరునినేదెప్పింతు - తరుణీతనయానడుగ - తగ దండూరిలమూ.

భా॥ యెవ్వారిమనసమూన - నేమికోరికగలదో - యెవ్వారెరుంగుదురు యీభువిలోన.

సూ॥ అటులయితెనాకిక - ఆనందమాయెను - తటకూన బిలిపింతు తరుణీచింతిలకా.

భా॥ ధరణీశివంప్యాట - ధామాశినఖుడావు - పరగూనయెల్లయును పాలింపూడికనూ.

వ॥ ఇటుల తన భార్యయొక్క మాటలకు ప్రీభాకరుండు మిగుల సంతసించి ద్వారకుంబిలచి యేమనుచున్నాడు.

సూ_గీ॥ ద్వారపాలకనీవేగి తక్షణమున ♦ కూరిమితోనాదు ముద్దులకూ
తుతయిన ♦ భద్రగామినినాచిన్న భద్రపతిని ♦ దోడుకొనిర
మ్మ్మహామ్మ్రంక నేనునిటకు.

వ॥ ఇటుల వచించిన ద్వారకుండు మహాప్రసాదంబనివెడలిపోయి సంతసో



భద్రావతి వేషంగాకడ

క॥ శ్రీపార్వతిహృదయేశ్వర ♦ పాపాటవిభంగసుజన ♦ పాతితలింగా
నాపాలిదైవమీవని ♦ నేప్రొద్దుస్మరించుదాన నేర్పడమదిలో.

తెరలో దర్వు ఆది

భా॥ తనయవాశ్చెనూ - వ॥ సుబ్జనులార - భా॥ సుర్హమునుహెచ్చె
నూ-భా॥ తనముద్దు భామినులనుగూడి - గానంబుజేయూచు కాళ్ళ

గజ్జెలుగదుల ॥భ॥ తిన్ననినడు మోముతో వగగుల్కుచు - సన్నని మధ్యం
బుతో - వన్నెటన్నానంబు బాగుగ జేసియు - వన్నెచీరయుగట్టి వొయ్యా
రమొప్పగ ॥భా॥ కురులూనున్నగ దువ్వియూ - కొప్పునుబెట్టిగొండలందు
నజేర్చియూ - యురమూన పసిడియాభరణాలు మెరయ్యాగ - కరమొప్పగ
శమూన గంధంబుబూసిన్ను ॥భా॥ వల్లాటురంజిల్లుచూ శివంప్యాట-మ
ల్లికార్జునిదల్చుచూ - చల్లాగయుప్పలపల్లి వంశజుడగు నెల్లయార్యుని
బ్రోవసెంతో ముదంబూన ॥భ॥

ద్వి-కం॥ బాలామణిమీరెవ్వరో ♦ చాలగమీచరితమిపుడు సంతసమొ
ప్పగ ♦ లోలాక్షి తెరయుకెళ్ళియు మేలుగవచియింపుజనులు
మెచ్చునటులగా.

తెరవెడలుట భ-దర్వు-త్రిపుట.

తనయానే - పద్మనిత్రాని - తనయానే-తనయున నేనిక తల్లిదండ్రు
ల - ఘనముగనాజ్ఞచె మనమురియాడెటి ॥త॥ యింతీనే స్మితముశశినీచేతి
బంతీనే - చేతులో చిలుకయు ప్రీతినిబలుకగ - ఖ్యాతిగచెలులకు నీతులు
గరిపెటి ॥త॥ బాలానే సద్గుణముల నీలానే - బాలనుయిప్పల పల్లియెల్లయా
ర్యు - నేలెటిశంకరులీలలు నమ్మిన ॥త॥

భద్రావతి ద్విపద.

వినవమ్మవో సఖి వినుపించెదాను ♦ కనవమ్మనాయొక్క కథము
చ్చటయును - శ్రీకరంబయినయీ క్షితిలోపలాను - పాకటభోగముల్
భాసిల్లుచుండు ♦ సర్ధమపరమేష్టి గలడింకవాతి ♦ పర్తిపతింటించు వసుధా
తలంబు - సమ్మోహమహునకు ననుగుసూనుండు - కొమ్మరొ సూర్యాంశు
సురవరులందు ♦ వారికిభార్యయు సరఘాయదేవి - వారిద్దరికినేను వరసుత
నమ్మ - విద్రుమబింబోష్ఠి వినవెహాపేరు - భద్రావతీయున బరగితినమ్మ -
ప్రీతితోజనకుండు బిలిపించెనన్ను - నాతిరోయిటుజేర నయమొప్పవొస్తి

భద్రావతి దర్వు-ఆది

హితమతివిన వేదెల్పెదాను-నాపేరు భద్రావతియు. దురితను వేడ్కతో
ను - సతతముజనకుని సన్నిధిజేరగ .. అతివైభవమున నరుదెంచితినిటు॥హి॥
మానీని చెక్కుటద్దములునూ - శోత్రముల సుందర - మూనుశ్రీకారముల
లమ్మించూను - చానరొముత్యపు సరులెదలేసియు - గానముజేయుచు కథ

చిటుకసిస్తిని ॥హి॥ కరములుకరులాతోండములు - పశికుచబంతులు బం
గారుకలుషంబులనమించూను - యిరుకక్కిల నన్నింతులుగొలువగ -
మురయుమునంతఃపురమునదిరిగెద ॥హి॥ జననీశ్రీఛాయాదేవివినవే- నన్న
నుదినమును - కనుచెప్పవలెనూ - గాచుగనవే ఘనమగునీక్షితి కాధా
రుండగు-దినమణితనయును తేజోవతినీ ॥హి॥ పల్లవాధరివీనుయేనూ - స
త్యముదప్ప కల్లాలుబల్కు-దానగాను - ఫుల్లమురంజిల యెల్లయునేలెటి -
మల్లికార్జునా మనమునదలచెద ॥హి॥

చెలి-వ॥ అమ్మాఅటులయితె మాకు చాలసంతోషమె కాని అ
దుగోఅచ్చట మీనాయనగారయిన సూర్యభగవానులున్నారు చెంతకేగి
విచారించుమి అచ్చటమీతల్లిగారుకూడ వున్నారు. అని యిటుల చెలిక
త్తెదెలిపిన భద్రావతీదేవి తనతలిదండ్రులవద్దికి జేరబోయి యేమనుచున్నది

సూర్యునికి ఛాయాదేవికి భద్రావతికి వాదం దరువ్వ ఆట

భ॥ దండామిదుగో నాయనసీకు ॥దం॥ దండాములిదుగోదోర్దండ
పరాక్రమ - మండితగుణనాపై నిండువేర్మినుజూడు ॥దం॥

సూ॥ చల్లగాను వర్ధిల్లుబాల ॥చ॥ చల్లగనువర్ధిల్లినీవిక తల్లిదండ్రుల
పేరునిల్పుము - యెల్లలోకములందు కీర్తిని యేపుమీరవహింపుతనయా

భ॥ జననీమీకూ - వందనమిదుగో ॥జ॥ జననిమీకిదె వందనంబు
ను - ఘనమదినిదర్పించుడానను - జనకుడిటునను విల్వనంపిన - పనియదే
మొ వినగదెల్పుమి ॥జ॥

ఛా॥ అమ్మారావె - ననుగన్నముద్దుల - గుమ్మారావె ॥అ॥ అ
మ్మాముద్దులగుమ్మానీకిక - సమ్మతిగ పెండిలియొనర్పగ - నెమ్మంబున బూని
జనకుడు - యిమ్మటబిలిపించెసుమ్మీ ॥అ॥

భ॥ వుల్లమున సంతసమాయె ॥వు॥ వుల్లమునకనుసంతసించితి - మ
ల్లికార్జునికృపచేటులాకా - తల్లిదండ్రులు మీరుయిప్పల - ఫల్లియెల్ల
యునేలుపాదలు ॥వు॥

వ॥ అని మరిన్ని యేమనుచున్నారు.

ముగ్గురికి వాదం దరువ్వ చాప్.

సూ॥ బాలనోనీమనమూనందూ - బలసియున్నామాటదెల్పు -
యేలయనగనీదుకోర్కె-యనూ - యడగియునేనూ- మేలుగాను పెండ్లినేతు

సూ ॥యడ॥

ఛా॥ అమ్మనీడుమదినీగలుగు - యట్టివరునీ జెప్పవేగా - సమ్మతించీ తండ్రితోడనూ - సంతసము హెచ్చ-కొమ్మరో విను పింపువేగను ॥సం॥

భ॥ నన్ను తడుగగా శేమియిటులా - నాదుతల్లీదండ్రులుమీరు-ము న్నుబ్రహ్మ(వాసీయుండునూ - జననీనానొచటా ముఖ్యవరునీవేడ్కతోడ నూ ॥జననీ॥

సూ॥ కోరినట్టీనరునీకూ - కోమలాంగీగూర్చెదాను - ధీసలయి నవారు సురవరులో - శూరులుయెవరో తేటపడగ దెల్పుమినాతో ॥శూ॥

ఛా॥ మొన్న విరులూ కోయబోవా - యన్న మాట దెల్పవేగా సన్నతాంగిదాచనేలనూ - చాలాగకోర్కె-విన్నవించూ జెనకూతోడను॥

భ॥ నారదుండూమున్నా బల్కె - చారుసుందరుడు భోవనుడూ- వారిజాక్షినీకూతగినట్టి వరుడంచూ దెల్ప కోరియుంటీవానీనామదిని ॥వా॥

సూ॥ ధారుణిసురుండుఅతడూ - తప్పగాదయతనీగోర - కారణం బూయెట్లుజవ్వనూ - నాముద్దులతనయా - కామ్య మెట్లో నిజముబల్కు- మూ ॥నా॥

ఛా॥ మునులయందో సురులయందో- మోదమందీతండితోనూ మనమునందూయున్నా పల్కులు - ఘనమతినీ నేడూ - వినగచాయా మేలు గలుగును ॥ఘ॥

భ॥ అగ్నియందూయవతరించే - యాఋష్యెల్లమెచ్చగాను- యగ్ని తేజమొప్పువాడయ్యా - దశదిక్కులయందు యావిరించికీర్తి-శానయ్య॥

సూ॥ బాలరో యాభోవనుడుండే - పట్టణంబూ యేనెరుంగ మేలు గాకూర్చెదట్టులా- యెల్లయనేలు- కాలకంఠుడెగలడూ మనకికా ॥యు॥

వ॥ యిటుల సూర్యుండు భోవసఋషియుండే పట్టణంబెద్దియో నె రుంగనిది యాతనినిటకు నెట్లురప్పింతునని యాలోచించుచుండ భద్రా వతీదేవి యేమనుచున్నది.

భ-వ॥ జననీ జనకులార యాభోవనఋషిని దప్ప యితరవరుని నేపెం డ్లియాడను ముమ్మాటికీమాటనిజము.

సూర్యునికి ఛాయాదేవికి భద్రావతికి వాతం దప్వ అట

సూ॥ వూరుపేరులేని వరునిగోరెదవేల బాలామణి . యిం(క పురు

లనెవ్వతెనయిన నూటికగోరను బాలమణి.

భ। పూటుపేసులేక యున్నారయెవరయిన - నాయనగారు - అట్టి చాటుసుందరయాని సమకూర్చునాకిక - నాయనగారు॥

సూ। జవసత్వసంపద చెన్నొందదెలియాక - బాలమణీ - అట్టి నవమోహనాంగుని నటుగోరతగదేమో - బాలమణి॥

ఛా॥ తనయారోవినుమీదు తండ్రిజెప్పినమాట - నాదుపుత్రి వేగ విశనున్న నీకిది విహితంబుగాదిల నాదుపుత్రి

భ। నారదుండు దెల్పె చాటుసుందరుడంచు - తల్లిగారు - యింక వేరేనెవ్వనికోర వెయ్యిజెప్పినగాని తల్లిగారు.

సూ॥ యిలలోననీకిట్టి హితవుగతగదుసుమ్మీ - బాలమణి - అట్టి కలహప్రియునిమాట కలనయిననమ్మకు బాలమణి.

ఛా। తల్లిదండ్రులమాట దప్పరు ధాత్రిని - నాదుపుత్రి - నీవుయె ల్లకన్యలవలె యోచించుమామాటి నాదుపుత్రి

భ। మానంబుగాచీర మాన్యుడుతానయ్యె - నాయనగారు - నా మానధనుండతడు మర్చివేరెనొల్లను నాయనగారు.

సూ॥ చల్లాగయిప్పులపల్లి మెల్లయ్యనేలు - బాలమాణి - యీమ ల్లికాజాతనికృప మరియెట్టులుండేనో బాలమాణ

భ-క॥ జనకాచింతిలనేలను ♦ పనిగనునేనడవికేగి ♦ భావనరుషికై ♦ ఘనమైతపమొనర్చెద ♦ అనుమానములేకనన్ను అంపుడి మీరల్.

వ। యిటుల భద్రావతీదేవి భావనరుషికై దపంబొనర్చెదనన్న సూర్యుడును ఛాయాదేవియు మిగుల దిగులొంది తమపుత్రికారత్నము తో నేమనుచున్నారు.

వాదం ముగ్గుకి టర్వ ఆది

సూ। వలదెనాతల్లి - మాటమునుబూస ।వల। వలదునాదగు పలు కువినుమిక - జలజలోచనఅడవియందున - బలుమృగంబులజూచిమనమున-భయమునొందెదు బాలికామణి వ।

ఛా॥ వనుగన్నబాల - నినువిడచినేదిన మోర్వజాల - అన్నపాన ములన్ని గోసియు - అడవిలోననమెట్లు నొసెద-కన్నతల్లిరో నిన్ను విడచియు

కాలమెటువలె గడపుచున్నాను

భ॥ జనకీజనకులాలు - మీరలు చింతజేయకు [illegible] - [illegible] మీరలిక అనుమానమొందక [illegible] - [illegible] దుచు - కాంతుతో [illegible] ॥౭॥

సూ॥ అమ్మా గోవిన వే - [illegible] కనా వాక్యములను - [illegible] వలుకు [illegible] [illegible] వదని - యిప్పుడే నీవెనకిదెచ్చెద ॥౮॥

ఛా॥ తనయా గోవిన వే - నీవిటు [illegible] ధరణిలో [illegible] - [illegible] నిక యిక్కనీ యిటు - అడవివాసము జేలజేసెద - ఘనమునీ [illegible] జన[illegible] కడుపడి [illegible] నీ [illegible] దెచ్చెను

భ॥ వాసీగవినుడీ - దీవించినా వాంఛదీర్చండీ - భాసురంబుగ నే [illegible] యిప్పల పల్లెవాల్లకు నేలు [illegible] - [illegible] - [illegible] ను నేదల్చె [illegible] నను.

భ-గీ॥ జనక నీవిట్టు చింతింప జనునె మీకు • లోకరక్షకనీ [illegible] తిరిలోక
జ్ఞాని • విగుటచేనీ వెఱంగని వసుధగలదె • [illegible]
క న [illegible] దాన.

వ॥ ఇటుల భద్రావతీదేవి [illegible] సూర్య
ధున్ను ఛాయాదేవియున్ను తమ [illegible]
[illegible] సించి యేమున [illegible] న్నారు.

సూ-గీ॥ [illegible] సహాసముల • [illegible]
లనంటి • [illegible] తముగ నేగినివింక తపమొ [illegible] • [illegible]
కొనిరమ్మ నీరజాక్షి.

వ॥ అటుల సూర్యుండు [illegible] భద్రావతీదేవి [illegible] లకు వందనంబిడి బయలు గెరియొక ఘోరారణ్యంబునం బ్రవేశించి అచ టి చిత్రంబులన్ని [illegible] యేమనుచున్నది

[illegible] - దర్వు - జాల్వా.

యీ [illegible] - [illegible] - దేవతు [illegible] వేసుక దిరిగెడు స్థలమని తోచెను ॥ [illegible] ॥ [illegible] జాజులు - [illegible] గంధపుతరావులు వల్లమురంజిల్లెను యీ [illegible] తెమ్మెర వీచగ ॥ [illegible] ॥ [illegible]

పికశారికరవములు సోకగ వీనులకందము - సకలమనోరథములు కొన - సాగక యుండు నెనిచ్చట ।యీ। కలకలయని పాడెటి కో - కిలలెన్నోగల విచ్చట - పులులు సుశిహ్మములాదిగ - గలవని నాకికదోచెను ।యీ। చక్కని సారంబులుగల - చల్లనిసలిల బ్జంబులు ఎక్కడ జూచిన నాకిక - యెంతో వింతగదోచెను ।యీ॥ సూటిగనే నపమునుని - చోటను జేసెదవరుకై - మాటికి యెల్లరు నేరౌటిపహా దేవ్రడగలడింకను ।యీ।

క॥ యీ ఘోరారణ్యంబున ♦ బాగుగ సేదవమెునర్తు భావనఋషికై
శ్రీగిరిజాప్రియవల్లభ ♦ వేగమె శాపుదిని నిన్ను వేడుకదలతుక్.

వ। ఇటుల భద్రావతి దేవియొక చెట్టుక్రింద గూర్చుండి తపంబు చేయ బూని యుండుటయు పిదప నొకనాడు ప్రభాకరుండు తనకూతురుకై వెదకుచు యేగుచున్నాడు.

సూర్యునిదరువ్ ఆట

తనయా నీవెటుబోతివె - నాముద్దుల తనయా నీవెటుబోతివో - ఘనమైనయడవిలో - కాంచనాంగిరో నీవు - పనిబూని తపమూనె పగిదిజేస్తున్నావో ।త। అప్పుడెవొద్దంటిని - నాతనయాని న్నొప్పుగ ప్రీతిమాలితీ చెప్పినపలుకులు చెవినీడకనునీవు - వొప్పులకుప్ప నీవు పవాసముల చేత॥త యెన్ని బుద్ధులు జెప్పినా - వినక నీవు యేగితివాటమూననూ - పన్నాగ నినుజూచు భాగ్యంబు నెన్నడో - అన్నాలమిన్నా నన్నారాడి పాల్జేసి ॥వ। కన్నా అనినుజూడకా - నొకఘడియైన - నున్నవాడనుగానికా - పన్నాగనిప్పల పల్లి యెల్లయు నేలు - పన్నాగహారుడు పాలించునిన్నిక ॥త॥

వ। ఇటుల దుఃఖించుచు సూర్యుండు అంబరవీధినుండి తన కొమార్తెయగు భద్రావతీదేవిని వెదకుచువచ్చుచుండ నొక యరణ్యంబున మౌనముద్రిందాల్చి తపంబొనర్చు భద్రావతింగని సంతోషభరితచిత్తుండై అనేకవిధంబుల దీవించి తన మనంబున నేమనుచున్నాడు.

సూ-గీ॥ బాలచంద్రునిమించు నా బాలమణిని ♦ చూచిపరులెవరయినను
సోకకుండ ♦ మత్ప్రితాపంబుచే నొక్క మాయకొలను ♦ కల్ప
నము జేతునిచ్చోట ఘనముగాను.

వ। యిటుల సూర్యుండు తన మాయచేత అచ్చట నొకకొలను యేర్పాటుచేసి యేమనుచున్నాడు.

సూ-గీ॥ భద్రపతిభావనుడుయిట్టి భావిలోని ♦ జలముద్రావినసుంకు
రూ చల్లగాను ♦ యితరులెవ్వరుయీజలంబించుకయిన ♦ స్వీ
కరించినజత్తురు సిరముబగిలి.

వ॥ ఇటుల వక్కాణించి సూర్యుంఁడు వెడలిపోవ నంత భావనరుషి ధనుష్టంకారంబు జేయుచు

భావ-దర్వు ఆది

మృగవేటలాడేదానునేడు - మగటిమితో డెత్తనూ ॥మృ॥ నగముల వర పన్నగములుబెదరగ - భుగులుజెంది భూనభములువణకగ ॥మృ॥ గండభేరుండంబులబట్టెదను - ఘుంఘుమ్మనినారి - అండబాయకమోగించెదనూ - రెండమ్ములవాదండిశిమ్మాముల - కొండలవలెనేగూల్తునిత్తని ॥మృ॥ శరభశార్దూలంబులబట్టెదనూ - భల్లూకములనుసే శరజాలామునానెరిగించెదనూ - గరగరలాడెటికారనుపోతుల - గురుతరముగనే గూల్తుఱంబున ॥మృ॥ వలలేసిపులులాబట్టెదాను - బట్టియుదాని - బలుచర్మమూనుదీసెదాను - ఫలమనినేనిక ప్రమథులుబొగుడగ - యిలనర్పించెదయీశునికిక నే ॥మృ॥ జనకూనిమాటసల్పెదా - శివంస్యాటపురీశుని - మనసూనదల్చుచుండెదా - పనిగనుయిప్పల పల్లమెల్లయును - ఘనమతినే లెదకాంతుతోనిప్పుడు

మత్తకోకిల

గుట్టలన్నియుమెట్టివచ్చియు - గ్రుడ్లనెర్రగజేసియు - చెట్టుకిందను గూరుమన్నది - చేటుబెట్టుతియొంటిమై - పట్టిదీనివధించియిప్పుడె-తాలనేతుగ్రికిత్తుగా - గొట్టితెచ్చెదగాకదీనిని - కోరిబాణచయంబునన్ ॥

వ॥ యిటుల భావనరుషి పులిచర్మంబుగైకొని మార్గాయాసంబు చేతదాహపీడితుండై అక్కడెక్కడ జలంబులు లేనందున తన మనంబున యేమనుచున్నాడు.

భావ దర్వు ఆట

శ్రీశైలవాసా - అంబికసహిత - చిద్విలాసా - శశిధరనీకిదెశరణుజేసెదస్వామి - విశదంబుగాదాహ వేదనకెట్లోర్తుగా ॥శ్రీ॥ శ్రీగిరిజాలోల భక్తసుపాల - సింధూరదయాశాలా - వాగీశవందిత వనజలోచనహిత - జాగుసేయకనాకు జలమిచ్చువారెవరు ॥శ్రీ॥ పుల్లంబులోనా - నినునమ్మితియు

తగభావతరా – చల్లగాయుచున్నట్టి యుల్లయానేలు – మల్లికార్జున దేవా వు లిసన్న భాగ్యమా ॥శ్రీ॥

క॥ అల్లదె బకముల గుంపులు ♦ కొల్లలుగా వచ్చుచుండె కోరికలలరన్ –
ఉల్లసిల సేవ్యాచెప ♦ చల్లనిజలముండునంచు సంతసమూరన్.

వ॥ అని యిటుల భావనఋషి యామాయామానసరోవరంబుం జేరి అం దున్న సౌకస్థానంబుల దీర్చుకొని జలంబులు పానీయం బొనర్చి నొకచో ట విశ్రమించి నలుదిక్కుల పరికింపవంత నక్కడ నొక చెట్టుక్రింద పతిధ్యానో ద్రేకంబుగా ధ్యానం బొనర్చుచుండు భద్రావతీదేవిని జూచి తనమనంబున నే విధముగ తలంచుచున్నాడు.

సీ॥ బాలచంద్రునిమించు ఫాలభాగమునందు ♦ కస్తూరిరేఖ చక్కగను
దీర్చి ♦ కురులకీల్జడవేసి కొండలందుపమర్చి ♦ పుష్పంపుహార
పంక్తి పొనగజుట్టి ♦ బంగారుజల్తారు పట్టుచీరధరించి ♦ సొమ్ములు
పొన్నటి సొంపుదాల్చి ♦ గళమునగంధంబు కటిని దుమ్మగబూసి
కాలికకన్నుల కరవుదీర్చి ♦ యింతశృంగారవతియయ్యె యిచట
తపము ♦ జేయుచుండెనుయిక యేను జెప్పజాల ♦ రంభ న్యాన్వేశి
ఘృతాచిక రతిమొయిదియు ♦ మదనశాస్త్రపుటీక మర్వంపు మొలక.

వ॥ అని యిటుల మరిన్నే మని వర్ణించుచున్నాడు

దరువు జాల్వ

ఈమానుదతీమణి యెవ్వరో – యెంతో చిత్రముదోచెను – వసుధలో దీనివర్ణింపగ – వశమౌనా కేశవహా ॥యీ॥ బాలాచంద్రునిమించు ఫాల భాగముదోచె – నీలనూతుమొగ్గదల బోలూ వెంటుకలూ ॥యీ॥ సుమశ రుసీధనువనదగు – సుదతీనుబొమలందము – కమలాదళములబోలు – కా మినికనురెప్పలుహా ॥యీ॥ తిలపుష్పమనమించు – తెగునాసాశికమైతె – తలనొప్పగ అధరంబులవర్ణింపగనాతరమే ॥యీ॥ శ్రీకారంబులబోలు చెలియాశ్రోత్రము అందము – శంఖంబును విదళించె డిజలజాక్షి కంఠమ్ముహా ॥యీ॥ కలికీసరిచములు బంగరుకలశంబులమించును – అలినేణి త్రొక్కి తెను – అరటిస్తంభంబులెహా ॥యీ॥ అరయగ యీసుందరమును – అవ నిలోనెందున గలదే – సురవరఖేచరకిన్నర – గరుడోరగకన్యయొకో ॥యీ॥ పల్లమురంజిల్లెన్నయీ పల్లవముఖినేజూడగ యెల్లయునేలెటిహాడగు మల్లే

శ్వరు మహిమలుకా ।యిహా।

వ। అని యిటుల వర్ణించుచు భద్రావతింజేరబోయి యిట్లనుచున్నాడు.

భా - దరువు - రూపకం.

యెవ్వారిదానవేని - వెంబడిరావత్తువుగా ।యె। నివ్వాటిల్లాగ జేయ నీవనమందున ।ని। తలిదండ్రులెవ్వరేవో - తరలాక్షి దెల్పవే ।త। కులమే దిక్కుళము యేది కోమలాంగ తెల్పవే ।కు। యెంత మాన్యులలోన - యేలానున్నావికా ।యెం। దండి మృగములజూచి - గుండెలో జడియకా ।దం। వనము నీవు చిలుక నాతో - మాటాడవేల నే - వనజాగురుతెర నక్రోసను - వనజాక్షి దెల్పవే ।వ। ధరణి యెల్లయున్న నేలు ధవళాంగు సాక్షిగా ।ధ। పరమానందము బట్టె - పతిగను జూడగా ।ప।

వ। యిటులనుచున్న భావనఋషిపలుకులు విని భద్రావతికన్నులు దెరచి మహాకోపంబున యేమనుచున్నది.

భావనఋషికి భద్రావతికి వాదం దరువు రూపకం

భ। జోరానీ వెవ్వడవు సన్నంటరాకూడదురా। కూర్రాసిచంపు మాటలు కూయుచున్నావురా ।జో।

భా। క్రూరుండగాను యేనికి - కూరూడవినగదే - కూరిమి నిన్నుజూచి కోరికగలిగెనే ।క్రూ।

భ। బోటులతోడనిట్లు - పోకిరిబల్కుటా - పాటిగాదందురిలలో పారిపొమ్మికఉరా ।బో।

భా। నీచక్కదనము జూచి - నేగోరియుంటినే - వాచాదోషంబు తేల విడిగావన్నెల వే ।నీ।

భ। పాపాత్మనా దురూపమా - భంగంబుజేసితా - కాష్టాడుకొమ్మి చే హాము - శాపంబు బెట్టెదా ।పా।

భా। శాపంబు బెట్టితేమి జడిసేననుకుంటివా - పాపాత్ముడనుచు నీవు బలికేవునుగువా ।శా।

భ। యింతటివీరుడవ్వనీ - వెవ్వరో దెల్పుడీ - చెంతకిటు రాకనీదు చరితంబు నుడువుడీ ।యిం।

భా। వల్లవాధరిముప్పలపల్లీయెల్లయున్న నేలు - మల్లికాజూనిసాక్షిగ

మరిగోడెవాను నేలు ।వ।



వాదం వర్వా ఆట.

భా। సుందరీమణిసీనువాక్కులకు - మోదమొందితి మదిసీ చింత్రలకూ ।సుందరి।

భ। ముందూచెప్పూమునీదూచరితముూ - మందబుద్ధి చెమాటలా డకుమూ ।ముం।

భా। భామవినవె నే భావనకుషినీ - పేరిమిబూనిననన్నేలుమంటేనీ।

భ। నామనోహరనీ వెవచ్చితివా - సోమసకుసూర్యసుతనింద్రబోవా ।నా।

భా। సరసిజాక్షిరో యిపుడన్న మాట - మరలబలూక ముమిందూనీనోటా ।స।

భ। భానుతనయాను భ్ర్రావక్షీని - వనజలోచననిన్నే గోరితినీ ।భా

భా। స్సూర్యసుతవంచు నే దెలియకాను - చర్యబూనీతి కుఱుంపూమికను ।సు।

భ। స్వామీ యేలామీకనుమానముూను - నామనంబుననినుగోరినాను ।స్వా।

భా। అతివఇూమాటతగదేమీనాక్షి - హితవుగానె చెల్లయ్యావె ఘసాక్షి ।అ।

వ। ఇటుల భామనరుషి పలుకులకు నులికిపడి భద్రావతీదేవి యేమ

నుచున్నది.

వాదం ఆట.

భ। దయజూడుడిక నాపై దండమర్పించెద ప్రాణనాథ - వేగ నయ మూగమీరలు నను పెండ్లియాడుడి ప్రాణనాథ

భా। నాథాయనుచు నీవు ననుబిల్వదగదేవో - భానుపుత్రి - నీ భ్రమ దమెరుంగవు వేదవిప్రుజుడనే - భానుపుత్రి.

భ। బహునాళ్ళనుండి నీ భ్రాంతితగిలియుంటి ప్రాణనాథ - నీవుబా హుబలుడవంచు పరగనేగోరితి ప్రాణనాథ

భా। ఘనగుణావళినీవు వరుసదెలియలేవు - భానుపుత్రి - నేభూ సురుడనుశయ్య పొత్తుతగదునీకు - భానుపుత్రి

భ। ఘనభూసురుడనంచు కతినంబుబల్కకాకు - ప్రాణనాథ - నీవు అ నలపుత్రుడవటయ్యా ఆమాటలికమాను - ప్రాణనాథ

భా। వనజాక్షినీకిట్టి వరుసనెరుజల్పితే - భానుపుత్రి - నన్ను అనలపు త్రుడవంచు అతివారోబలికెవు భానుపుత్రి.

భ। నారదుండుమున్ను నాతోడబలికెను - ప్రాణనాథ నీకుమూడు తే జముగల్ల మగడు భావనుడంచు ప్రాణనాథ

భా। ఆలాగమునినాథు ఆనందమాయెను - భానుపుత్రి - నేడుయిల లో వెల్లియనేలు యీశునిసాక్షిగ - భానుపుత్రి

వ। అని యిటుల భావనరుషి సంతోషపడిన భద్రావతీదేవి వికసితవదనారవిందయై యేమనుచున్నది.

వాదం రూపకం.

భ। ప్రాణేశనేడునాదుభాగ్యమేమందుగా - నాకోరికెతోడమీరికట నయగూడెంచూటచే ।ప్రా।

భా। వనజాయతాక్షినీదు - వాంఛదెల్లెనుగా - మనసవ శీఘ్రితన్నుదే డు మనలనుగూర్చెగా ।వ

భ। గూర్చినందునిపొందుగూడ - గూడ వెంకటేశ - వోయ్యారికోజ లనుమిన్న వల్లరాజుబారికి ।గూ॥

భా। అతురతజెందుకేల - అతివారోవినగదే - శాంతమతిపెండ్లియైన వెనుకసుఖయింతమే ।అ।

భ॥ ఆసించియుంటినిన్నాళ్ళకైన గన్నబోతిని - వోసుగుణావర్యనా మువాంఛలుదీర్చుడీ ।ఆ।

భా॥ తరుణినీవిటులబలుక - తగదందఱెల్లరూ - పురుషులబలమిజేయ - పొలతికిజెల్లదూ ।త।

భ॥ అటులయితెప్రాణనాథ అనజాలనేటికీ - తటతూనజోదమిక వ్రాతండ్రిసన్నిధికీ ।అ।

భా॥ మగువానీతల్లిదండ్రులు మరియేమానందుతో - తగులాగలిగేనుసూడు - (పనమణిపుత్రిరో ।మ।

భ॥ జననిజనకులయాజ్ఞ సమ్మతిగయికొని - ఘనమైనవ్రతమును స్త్రీకై గడపూచునుంటిని ।జ।

భా॥ మోదమూయెనునాడు - మదిసంతసిల్లెగా - పోదాముపదవే యెల్లయుపోషూనిసమ్మిగా ।మో।

వ॥ అని యిటుల భద్రావతీదేవి భావనఋషిం దోడ్కొని తన జననీజనకుల వద్దికి జేరంబోయి వారలకు వందనంబులాచరించిన సూర్యభగవానుడు వారలనాశీర్వదించి భావనఋషిం యాలింగనంబొనర్చి యేమనుచున్నాడు.

సూర్యునికి భావనరుషికి భాయకు భద్రావతికి

వాదం దరువు ఆట

సూ॥ భావనరుషినీదుబంధువులెల్ల - క్షేమంగనున్నారెజగతిపిలసిల్లా ।భా।

భా॥ స్వామిమీకృపచేత - సర్వజనములు - క్షేమంగనున్నారు చెన్నొందగాను ।స్వా॥

భా॥ నీవుగోరినకోర్కె - నేడూఫలించే - మావంశమునకీర్తి మర్త్యమాదిహెచ్చె ।నీ॥

భ॥ జననీనన్నిటుగొప్పజేయుటతగదే - జగమూలికృపగాని - జేసీనదేమె ।జ॥

సూ॥ మాచిన్నసుతనిన్ను మరిపెండ్లియాడ - యోచించియుండేను యొప్పగవలయూ ।మా।

భా॥ మీరుజెప్పినయట్లు - మేదీనిగూడా - పరిణయము డుదు -

భామినీనిచయం |మా|

భా॥ నాముద్దుబాలతో నవమోహనాంగీ - నామీదిప్రేమతోను తివమరువకుమా |నా|

భ| జననీతో సీవిట్లుచింతిల్లుటేలా - మనమానినిన్నే పుమమరువాగ జాల |జ|

సూ॥ వుల్లముఁలర బ్రాహ్మణులబిలుపింతూ - యెల్లయ్యానేలేటియిూ శానిదలతూ |వు|

సూ-వ| వరే సేవకా తక్షణంబున బోయి బ్రాహ్మణోత్తములను నిచ్చటికి బిలచుకొనిరమ్ము

సే-వ| చిత్తము అలాగే నటిత్వరితంబున బోయెత్తిత్తుకు అని యిటుల బ్రాహ్మణుల బిలిపించిన యాబ్రాహ్మణోత్తములు సూర్యునకు వందనం బాచరించి యేమనుచున్నారు.

బ్రాహ్మణులకు సూర్యునకు వాదం అట

బ్రా॥ యెందుకొరకునన్ను పిలిపించియుంటిరో సూర్యదేవా - మీరు సందేహమునుమాని పరగానదెల్పుడి సూర్యదేవా

సూ| నాచిన్నితనయను నరణమొప్పయినాదు - విప్రవర్యా - వే గ యోచించియుంటేని యూజ్యాహమును సేయు - విప్రవర్య

బ్రా॥ వరుసెవ్వనినినీవు వరునినియమించితివి సూర్యదేవా - అట్టి వరునీనామంబేమో వరుసాతో దెల్పుము సూర్యదేవా

సూ॥ భావనరుషియుంద్రు - మార్కండేసుతుడయ్యా విప్రవర్యా - అట్టినవయువ్వనునకిక నాభద్రావతినిత్తు విప్రవర్యా.

బ్రా॥ అలాగయిననాకు ఆనందిమాయెను - సూర్యదేవా - మీ రేలాయోచించేరు - యిూవేళమంచిది సూర్యదేవా

సూ॥ చాలసంతోషంబు సమకూర్తుపెండిలి - విప్రవర్యా నే యిలలోనెల్లయనేలు యిూశానిసాక్షిగ - విప్రవర్యా

వ॥ యిూరీతి బ్రాహ్మణుండు వచించిన ప్రకారయుండు ము భావనరుషికిన్ని భద్రావతికిన్ని శుభముహూర్తంబున వివాహము జ ట యెటువలెను.

బ్రా-శ్లో॥ తదేవలగ్నం సుదినంతదేవ • తారాబలం చంద్రబలం

తదేవ । విద్యాబలం దైవబలంతదేవ లక్ష్మీపతే తేంఘ్రి యుగం స్మరామి ॥

శ్లో॥ శ్రీరామపత్నీ । జనకస్యపుత్రీ । సీతాంగనా సుందర కోమలాంగి । భూ [illegible] జాతా - భువనయికమాతా - వధూవరాభ్యాం వరదా భవంతు [illegible]

[illegible] యిటుల వివాహంబు గావించిన నక్షూవరులు పెద్దలగువారలం దరికి [illegible] లాచరించుటయు నంత [illegible] [illegible] వారల నాశీర్వదించిరట [illegible]

[illegible] వ్వగించుట నాదం దరువు జంపె

[illegible] [illegible] వహ్నిగ [illegible] - పర్వేందుముఖ నెట్లు [illegible]

[illegible] [illegible] ఘనమదీతల పోసికా [illegible]

భా॥ తొలుత నీ ప్రేమ యీకన్నె బెంచితిమీ - వన్నె మీరగ నీవు మన్నించి కావు.

భా॥ జననిజనకుల ప్రేమ చేత బెంచినది - ఘనముగా రక్షింతువనజలోచనినీ.

నూ॥ తప్పుకోపము సేయ తగకోపపడకూ - వొప్పులాకుప్పయిది వోర్చుకొమ్మికనూ.

భా॥ మామయ్య వినుమయ్య నాని నీమణిసీ - నామదీరంజిల్ల సతి ప్రేమజూత్తు

సూ॥ మల్లికార్జున నిసేవ మరువకుడిమీరు - మొల్లయ్యపోషుడని యిలదలప్పెడికను.

వ॥ యిటుల భద్రాపతిని వప్పగించి సూర్యుండును ఛాయాదేవియున్ను నవూరులనాశీర్వదించి వెడలిపోవ భద్రావతింజూచి భావనఋషి చిరునగవుతో యేమనుచున్నాడు.

భావనఋషికి భద్రావతికి వాదం ఆట

భా॥ పరమేష్ఠిమునువ్రాయు ఫలము ఫలించెను - ప్రాణసఖి - మనకు పరిణయము మయ్యెను భాసిల్లెనామది ప్రాణసఖి.

భ॥ నాకోర్కె ఫలియించె నవమోహనాకార - ప్రాణనాథ మీరు




చకోనుడీ వెవిూకు శరణు సమర్పింతు - ప్రాణనాధ

భా॥ మగువారో సేనింక మాతు బారికినోర్వ - ప్రాణసఖి - నీవు యి
షు సంబున నాతోను యుంపూగ గూడావె ప్రాణసఖి

భ॥ అందాకు మిూమది సందేహపడపద్దు - ప్రాణనాధ - వోయిందూ
సమాకార యుందూ జేరగరమ్మా - ప్రాణనాధ

భా॥ బింబాధరోష్టి నీపెదవి తేనియలొలుక - ప్రాణసఖి - చాలి
సంబరమున నొక్క చుంబానమివ్వావె - ప్రాణసఖి.

భ॥ అత్తరుపన్నీరు అరుదాగ జల్లెద ప్రాణనాధ - నాపుచిత్తజుకే
ళినిశిక్షింబుద సేయు ప్రాణనాధ

భా॥ ఆలాగె నినుగూడి అతివ సుఖింతును - ప్రాణసఖి నేడు యిల
లో మెల్లయునేలు యీశూనిసాక్షిగ - ప్రాణసఖి

సీ॥ ఇనసుతయు భావనర్షి యింపుగాను • చాలసంతోషమొందగా
సద్యోగర్భ • మందు నూటొక్క కొడుకులు మానధనులు • నుద్భ
వించిరి జగమెల్ల నుల్లసిల్ల.

వ॥ ఇటుల భావనఋషికి భద్రావతికి యందు నూటొక్క పుత్రులుద్భ
వించి వారలు జననీజనకుల ఆజ్ఞను శిరసావహించి కనుల తంతుపుల వల్లన క
డు చిత్ర విచిత్రములగు వస్త్రంబులం గల్పించి యెల్లలోకంబులకు పంచిపె
ట్టి దేవతల చేత దివ్యవరంబులం బడసి సంతోషంబున కాలము గడుపుచుండి

తఱి కావున

గీ॥ పద్మతంతువుచే వారు పలువిధముల ♦ వస్త్రములకల్పనము జేసి వ
సుధనుండు ♦ వారివారికినొసగుట వలనభువిని ♦ పద్మశాలీయులని
పేరుబరగిరిలను.

మంగళహారతి ఆట.

మంగళంభావనఋషివర్యా - మహామేరుధయిర్యా - మంగళంమార్కండతనయా - మంగళంభద్రాపతీప్రియా - మంగళం సుగుణావిశేషా - సంగరంబునందుదైత్య - పుంగవులగెల్చినవారలు ॥మం॥ నిందువేడుకమదిని గయితేర - మీరుచరుడగుమా-ర్కండమునికులచంద్రమదినూరా - మాడుయుగములందుకీర్తిగాంచి - మోదమున వడసీయునిప్పుడు - గూడుయిాశలికాళ్లమందున - గురిగవస్త్రములిచ్చువారలు ॥మం॥ చల్లగనుదీవెనలు మాకిమ్మా - బాగయ్యదాసుని - పుల్లమలరగనేలుమికనుమ్మా - కొల్లలుగసిరులిచ్చికావుము - కోరికలరగమహినియిప్పలపల్లి బాలయసూనుడగుచూ - మెల్లయ్యాఖ్యుని నేవుమీరక ॥మం॥

ఫలశ్రుతి

కం॥ ఈకథనెవ్వరువిన్నను ♦ ప్రాకటముగనాడమరియుపఠనమొనర్పగ ♦
లోకేషుడొసగుశుభముల ♦ నేకములనిడలచువాడ నేర్పడమదిలో.

కవి అభిప్రాయము

గీ॥ చదువనైతియేను ఛందసాగమమును ♦ అరయలేనొకింత నాయర
మైన ♦ తప్పులున్నమీరు తనయునిక్షమెన్నంచి ♦ దిద్దరయ్యమీరు
ధీరవరులు.



గద్య

ఇది వైశ్యకులపారావార సుధాకర పునిగళిల గోత్ర శ్రీదక్షిణ శాల్వ
శాలవంశ ప్రదీపక వీరన్న జ్యేష్ఠపుత్ర రాజమాంబగర్భ
తనూభవ సుగ్రీవవిజయ మార్కండేయ మత్స్యేం
ద్రనాథ యిత్యాదిగ్రంథరచన భాగధేయ
సకలసుజనవిధేయ బాగయ్యనా
మధేయునిచే రచియింపం
బడిన భాతసరుషి
చరిత్రంబనుయ
క్షగానము
సంపూర్ణము
శ్రీశ్రీశ్రీ

ప్రమోదూతనామ సం॥ వైశాఖ బ॥ 2 మంగళవారము.



కొండా వీరయ్యగారి పిప్రిసుర ముద్రాక్షరశాల, శికిందరాబాద్.

ప్రకటన

ఈక్రింద సుదహరించిన గ్రంధములు వి. బాలాజీదాసు గారివి మా వద్ద దొరుకును.

1	కుశలవ విజయం	రు. 0-10-0
2	గయోపాఖ్యానము	0- 8-0
3	ప్రియంవద చరిత్రము	0- 8-0
4	జయప్రద లేక పురూరవ	0- 8-0
5	త్రిశంకువిజయము	0- 8-0
6	నలచరిత్ర	0- 8-0
7	సీతాకళ్యాణము	0- 8-0
8	రుక్మాంగద లేక ఏకాదశీ మహాత్మ్యము	0- 8-0
9	ద్రౌపదీ మానసంరక్షణము	0- 8-0
10	దయాకర విజయము	0- 6-0
11	సూరదాసు చరిత్రము	0- 6-0
12	పురందరదాసు చరిత్రము	0- 6-0
13	కర్ణానందదాయిని (పద్యములు)	0- 6-0
14	హరికథేతిహాసమంజరి మొదటిభాగం[పద్యములు]	0- 6-0
15	డిటో 2 వ భాగం [కీర్తనలు]	0- 6-0
16	కుచేలోపాఖ్యానము	0- 6-0
17	రామదాసుచరిత్ర చల్లా రామలింగయ్యగారి విరచితము	0- 6-0
18	శశిరేఖా పరిణయము (హరికథ)	0- 8-0
19	భామినీవిలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి	0- 4-0
20	వసంతయామినీ స్వప్నము [నాటకము] డిటో	0-12-0
21	సావిత్రి ఆ॥ నా॥ దాసుగారి విరచితము	0.12.0
22	మార్కండేయవిలాసము చె॥ బా॥ విరచితము	0- 8-0
23	మత్స్యేంద్రనాథచరిత్రము చె॥ బా॥ విరచితము	0- 8-0